RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

www.aksharavedam.com

ప్రతి అక్షరం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 262 పేజీలు - 08 వెల - 02/- మంగళవారం 12 ఆగస్టు 2025

## 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ
# ఉద్రిక్తం

**ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ**

**ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు**



**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 11:** బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి మిగతా2లో...

## ఎంపిలకు మరో కొత్త నివాస
# సముదాయం

**- కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ**



**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు మిగతా2లో...

## సివిల్స్ ప్రిపేర్ అవుతున్న
# వారికి అండ

**రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం**

**మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి**



**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్11:** సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు మిగతా2లో...





# సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ భేటీ

**బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ**

**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్11:** తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృత్రంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. మిగతా2లో...

## కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ
# నివేదికే ముఖ్యం

**మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు**

**స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం**

**మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**అక్షర వేదం/కరీంనగర్,ఆగస్టు11:** మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. మిగతా2లో...



## నిషేధిత జాబితాలో
# మరిన్ని పార్టీలు

**రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఇసి**

**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 11:** చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు- కేంద్ర ఎన్నికల మిగతా2లో...

## లోక్‌సభలో నాలుగు కీలక
# బిల్లులు ఆమోదం



**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 11:** విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు మిగతా2లో...

## సమస్యల పరిష్కారంలో
# పట్టువిడుపులు ఉండాలి

**షూటింగ్‌ల నిలిపివేత సరైన నిర్ణయం కాదు**

**కలసి చర్చించుకోవాలని కార్మికు సంఘాలకు మంత్రి సూచన**



**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్11:** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పట్టు విడుపులతో ఉండాలని నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఒకరి ఇబ్బందులను మరొకరు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీ- ఏర్పాటు- చేసుకోవాలని.. నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతి నిధులు మంగళవారం మరోసారి చర్చించుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దిల్ రాజుకు మంత్రి సూచించారు. సినీ కార్మికుల మిగతా2లో...

## ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్,హరీష్‌లతో కెసిఆర్
# మంతనాలు

**కాళేశ్వరం నివేదిక తదితర అంశాలపై చర్చ**

**బిజెపిలో విలీనం అంటూ వస్తున్న వార్తలపైనా ఆరా**

**అక్షర వేదం/గజ్వేల్,ఆగస్ట్11:** కాళేశ్వరం నివేదక తరవాత మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వరుసగా పార్టీ ముఖ్యులతో భేటీ అవుతున్నారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన మిగతా2లో...



## వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు

**హెచ్చరిక జారీ చేసిన భారత వాతావరణ శాఖ**

**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 11:** దేశవ్యాప్తంగా వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారిపోతోంది. ఈ క్రమంలోనే భారత వాతావరణ శాఖ దేశంలోని పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో మిగతా2లో...

# కాగ్ త్రైమాసిక నివేదిక

**ఆదాయం తగ్గడంపై కెటిఆర్ విమర్శలు**



**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్11:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగి స్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఆరు గ్యారెంటీ-ల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి నష్టం మిగతా2లో...

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

(మొదటి పేజీ తరువాయి)

లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు.పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

# ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ. 1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. -టైప్-÷ఎఒఒలో భాగంగా 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది.ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

# నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

(మొదటి పేజీ తరువాయి)

సంఘం వెల్లడించింది. ఇటీ-వల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్‌లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు- వేసే పక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు- ఈసీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ- చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు- తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించినట్లు- వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

తమ మేనిఫేస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యుడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

# సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించి నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

# కాగ్ త్రైమాసిక నివేదిక

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ. 2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు- అప్పుగా తీసుకున్నారు. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఆర్థిక రంగాన్ని ఎలా గాడిన పెడుతారో కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు చెప్పగలరా..? అని కేటీఆర్ నిలదీశారు.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారథ్యంలో ఏర్పాటు అయిన సెలెక్ట్ కమిటీ సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ ప్రక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెన్ బిల్లును , నేషనల్ యాంటీ డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ-, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝూర్ఖండ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో వచ్చే మూడు నుంచి ఏడు రోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనవసర యాత్రలు చేయొద్దని ఐఎండీ అధికారులు సూచిస్తున్నారు. ఢిల్లీ-ప్రాంతంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని ఐఎండి చెబుతోంది. ఇక్కడ ఎల్లో అలర్ట్ జారీ అయింది. గరిష్ట ఉష్ణోగ్రత 34-36శాతం. ఈ మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 26-28శాతం ఈ మధ్య ఉంటుందట. ఆగస్టు 13, 14 తేదీల్లో వర్షం కారణంగా చల్లగా అనిపిస్తుంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, లక్నో, గోరఖ్‌పూర్, వారణాసి, మీరట్ వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇక్కడ రోజువారి ఉష్ణోగ్రత 32-35శాతం. రాత్రి 24-27శాతం మధ్య ఉంటుంది. బీహార్‌లోని దక్షిణ జిల్లాలు గయా, పట్నా, నవాడా, భాగల్పూర్‌లలో ఆగస్టు 12 నుంచి 14 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయింది. నవాడాలో గంగా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటు-తోంది. ఉత్తర బీహార్‌లో మోస్తరు వర్షాలతో పాటు-40-50 కి.మీ వేగంతో గాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కాబట్టి, ఈ ప్రాంతాల్లో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 12న రెడ్ అలర్ట్ జారీ అయింది. ఉత్తర కాశీ, రుద్ర ప్రయాగ్, చమోలీ, బాగేశ్వర్, పిథోరాగఢ్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లో 13 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందట. ఆగస్టు 13, 14 తేదీలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. డెహ్రాడూన్, బాగేశ్వర్‌లలో భారీ వర్షాల కారణంగా పాఠశాలలు మూసివేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున, ఈ ప్రాంతంలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, సోలన్, షిమ్లా, సిర్మౌర్, మండీ, చంబా, కాంగ్రా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఆగస్టు 12న భారీ వర్షాలు, ఆ తర్వాత 13, 14 తేదీల్లో మోస్తరు వర్షాలతో పాటు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా. మన తెలంగాణలో కూడా 17 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. 13 నుంచి 17 వరకు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కాబట్టి, లోతట్టు- ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. డిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

వేతనాలు పెంచా లని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న విష యం తెలిసిందే. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ షూటింగ్‌లను నిలివేస్తున్నట్లు- నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. పని చేస్తూనే తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలి కానీ, షూటింగ్‌లను నిలిపివేయడం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు, నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్ ఉన్నారు. పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్ఎల్‌బిసి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఇది కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఈ టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు. కాళేశ్వరం నివేదిక రావడంతో.. బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు. నివేదికతో బీఆర్ఎస్ బాగోతం బట్టబయలైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ప్రజలు ఎన్నికల్లో గెలిపించారని స్పష్టం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి వివరించారు.

# ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్,హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు- సమాచారం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు- విచారించిన ఈ కమిషన్.. ఇటీ-వల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు- కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీం కోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు- పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు- ఒక ప్రచారం అయితే ఉదృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

# సిఎం రేవంత్ రెడ్డికి ఊరట

## ఎన్నికల కేసును కొట్టివేసిన హైకోర్టు

**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్11:** సిఎంపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పుర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయ మూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజు ల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంనాలుగు వారాలకు వాయిదా వేసింది.

# విద్యార్థినుల భద్రతకు షీటీమ్ అండగా ఉంటుంది: ఎస్ఐ రాజశేఖర్







**అక్షర వేదం/మందమర్రి ఆగస్టు 11:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఈరోజు మందమర్రి పట్టణంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా ఫూలే బాలికల పాఠశాలలో "షీ టీమ్" ఆవశ్యకతపై విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ మరియు మంచిర్యాల షీ టీం ఎస్ఐ ఉష ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల షీ టీం ఎస్ఐ ఉష మాట్లాడుతూ, మహిళలు, యువతులు, మరియు విద్యార్థినులను వేధింపుల నుండి రక్షించేందుకే షీ టీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్టాపులు, పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో ఉంటూ ఆకతాయిల ఆగడాలను అరికట్టడమే షీ టీమ్స్ ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా, వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ వాట్సాప్ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని ఆమె భరోసా ఇచ్చారు.అనంతరం మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో చదువుపై దృష్టి సారించాలని, వారి రక్షణ బాధ్యతను పోలీసులు తీసుకుంటారని అన్నారు. ఆపద సమయంలో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని, షీ టీమ్ సేవలను సద్వినియోగం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మందమర్రి పోలీస్ సిబ్బంది, మరియు విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి: జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు



**అక్షర వేదం/జోగులమ్మ గద్వాల ఆగస్టు/11:** ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి ఫిర్యాదు పై తక్షణమే స్పందించి చట్ట ప్రకారం పరిష్కరించే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, తెలియజేశారు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు డి. ఎస్పీ, సర్కిల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలుమూలల నుండి వచ్చిన 12 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉన్నతధికారులతో పాటు పోలీస్ స్టేషన్ ల ఎస్ హెచ్ ఓలకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రజా సమస్యలనకు సిబ్బందిని కేటాయించి త్వరితగతిన సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు.ప్రజా పిర్యాదుల పై ఎలాంటి అలసత్వం చూపకూడదని, ఆయా కేసులలో చేసిన పురోగతి ని బాధితులకు తెలియజేయాలనీ అన్నారు.వచ్చిన పిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి -07కుటుంబ తగాదాలకు సంబంధించి -03 ఇతర అంశాలకు సంబంధించి 02 పిర్యాదులు రావడం జరిగింది.

# మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్



**అక్షర వేదం/కాటారం, ఆగష్టు, 11:** సోమవారం కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు జిల్లా ఉద్యాన శాఖ అధికారి, ఏ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో, తన సొంత వ్యవసాయ క్షేత్రంలో 11 ఎకరాలలో ఆయిల్ పామ్ పంటని మొదటగా మొక్క నాటి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల చాలా రకమైనటువంటి చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని, రైతులకి ఆర్థికంగా ఎదిగే అవకాశాలను చాలా వరకు కల్పిస్తుందని, నీటి వసతి కలిగిన ప్రతి రైతు ప్రత్యామ్నాయ పంటల వైపుగా ఈ ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ఆయన తెలపడం జరిగింది. రైతులు ఈ ఆయిల్ పామ్ పంటలో అంతర పంటలుగా మిరప, పత్తి, మొక్కజొన్న మరియు ఇతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంది గనుక రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ పంటని ప్రోత్సాహాలు కల్పిస్తూ రైతులకి వెన్నదన్ను గా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్, ఉద్యాన శాఖ అధికారి మని, మాజీ ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, పిఎసిఎస్ డైరెక్టర్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

**అక్షర వేదం/డోర్నకల్ ఆగష్టు 11:**మరిపెడ పట్టణానికి చెందిన క్రీ"శే" గంట్ల జితేందర్ రెడ్డి -శ్రీమతి మంజుల కూతురు దివ్య-రాజవర్ధన్ రెడ్డి వివాహం ఇటీవల జరుగగా, నేడు మరిపెడ లోని వారి స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో పాల్గొని వదువరులకు పట్టువస్త్రాలు అందించి, శుభాకాంక్షలు తెలియచేసి ఆశీర్వదించిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ '



# నులి పురుగుల నివారణ దినోత్సవం



**అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు,11:** 1-19 సంవత్సరాల వయసున్న పిల్లల్లో నులి పురుగుల నివారణకు తప్పనిసరి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జంగేడు కెజిబివి పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల అంగన్ వాడి కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాలలో మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 69,652 మంది పిల్లలకు మాత్రలు వేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 మంది మెడికల్ అధికారులు, నలుగురు ప్రోగ్రాం అధికారులు, అంగన్ వాడి కేంద్రాలు 604, ఆశాలు 415 మంది, మల్టీ పర్పస్ సిబ్బంది 60 మంది, 142 మంది ఏ ఎన్ ఎమ్స్ పాల్గొంటున్నారని తెలిపారు. 11వ తేదీన ఏదేని కారణాలతో మాత్రలు వేయని పిల్లలకు ఈ నెల18వ తేదీన మాప్ అప్ డే ఉంటుందని, ఆ రోజు తప్పనిసరి మాత్రలు వేయాలని సూచించారు.మాత్రల వలన ఎలాంటి ఆనారోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు పడొద్దని తెలిపారు. మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులకు మాత్రలు వేయాలనీ, 1 సంవత్సరం నుండి 2 సంవత్సరాల వారికి సగం మాత్ర , రెండు సంవత్సరాలు ఆ పైబడిన వారికి పూర్తి మాత్ర నమిలి మింగించాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు, ఆర్బీఎస్కే బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంఛార్జి వైద్యాధికారి డా శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ కుమార్, వైద్యులు డా ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో ఎస్సీ బాయ్స్, గర్ల్స్ కాలేజి హాస్టల్ ఏర్పాటు చేయాలి



**అక్షర వేదం/చెన్నూరు మంచిర్యాల్ జిల్లా ఆగస్టు 11:** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణ కేంద్రంలో ఎస్సీ బాయ్స్, గర్ల్స్ కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యు ) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. చెన్నూరు కిష్టంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదివే విద్యార్థులు కాలేజీ హాస్టల్ లేక ఇబ్బందులు అనేక ఎదుర్కొంటున్నారు. గర్ల్స్ కాలేజ్ హాస్టల్ లేక అమ్మాయిలు గ్రామీణ ప్రాంతాల నుండి రావాలంటే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉన్నది. చెన్నూరులో కాలేజీ బాయ్స్ హాస్టల్ కొరకు బీసీ హాస్టల్ ఒక్కటే ఉన్నందున ఎస్సీ క్యాటగిరి విద్యార్థులకు ఇబ్బంది అవుతుంది. కావున విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చెన్నూరులో కాలేజీ హాస్టల్ ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు పి.సికిందర్, నాయకులు కె. కార్తీక్ పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణ దినోత్సవం



**అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు,11:**1-19 సంవత్సరాల వయసున్న పిల్లల్లో నులి పురుగుల నివారణకు తప్పనిసరి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జంగేడు కెజిబివి పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల అంగన్ వాడి కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాలలో మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 69,652 మంది పిల్లలకు మాత్రలు వేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 మంది మెడికల్ అధికారులు, నలుగురు ప్రోగ్రాం అధికారులు, అంగన్ వాడి కేంద్రాలు 604, ఆశాలు 415 మంది, మల్టీ పర్పస్ సిబ్బంది 60 మంది, 142 మంది ఏ ఎన్ ఎమ్స్ పాల్గొంటున్నారని తెలిపారు. 11వ తేదీన ఏదేని కారణాలతో మాత్రలు వేయని పిల్లలకు ఈ నెల18వ తేదీన మాప్ అప్ డే ఉంటుందని, ఆ రోజు తప్పనిసరి మాత్రలు వేయాలని సూచించారు.మాత్రల వలన ఎలాంటి ఆనారోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు పడొద్దని తెలిపారు. మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులకు మాత్రలు వేయాలనీ, 1 సంవత్సరం నుండి 2 సంవత్సరాల వారికి సగం మాత్ర , రెండు సంవత్సరాలు ఆ పైబడిన వారికి పూర్తి మాత్ర నమిలి మింగించాలని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు, ఆర్బీఎస్కే బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంఛార్జి వైద్యాధికారి డా శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ కుమార్, వైద్యులు డా ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం ఉర్సు ఉత్సవాలకు 2 క్వింటాల బియ్యం

### - అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు

**అక్షర వేదం/కేసముద్రం :-ఆగష్టు 11:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ అమీర్ బాబా దర్గా నందు ముస్లిం సోదర, సోదరిమనులు లు ఈ నెల ఆగస్టు 16 న జరుపుకునే ఉర్సు ఉత్సవాలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఉర్సు కమిటీ ముస్లిం పెద్దలు అడిగిన వెంటనే స్పందించి వారికి 2 క్వింటాల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవ కమిటీ పెద్దలు మాట్లాడుతూ. ఉర్సు ఉత్సవాలకు అడిగిన వెంటనే స్పందించి 2 క్వింటాల బియ్యం అందజేసిన వారికి వారి కుటుంబానికి అల్లా ఆశీర్వాదంతో పాటు వారు చేసే ప్రతి పనిలో ఆ అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటాయని అన్నారు. కమిటీ అధ్యక్షులు ఎండి అమీర్ పాషా, నాయబ్ సదర్ షేక్ ఇసుబ్, ఎండి యాకుబ్ పాషా, సభ్యులు ఎండి సైదులు, ఎండి యాకూబ్ పాషా, ఎండి మహమ్మద్,ఎండి అజారుద్దీన్,షేక్ భాషా మియా,షేక్ మహాబెల్లి, ముజాఫర్ లు ఎస్కే అన్వర్,షేక్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

# 5 రూపాయలు భోజనం క్యాంటీన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే





**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ఆగస్టు/11:** గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న 5 రూపాయలు భోజనం క్యాంటీన్ ను ఎమ్మెల్యే సందర్శించి భోజనము ప్రజలకు వడ్డించారు. అదేవిధంగా ప్రజలతో భోజనం ఎలా ఉందని విషయాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది.ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , మాజీ కౌన్సిలర్స్ శ్రీను ముదిరాజ్, షుకుర్ నాయకులు నాగేంద్ర యాదవ్, వీరేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ బస్సులపైన ప్రత్యేక తనిఖీలు చేపట్టిన జోగులాంబ జిల్లా ఆర్టిఏ అధికారులు...

**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి ఆగస్ట్ 11:** జోగులాంబ గద్వాల జిల్లాగద్వాల పట్టణ ప్రాంతాలలో ఐజ రింగ్ రోడ్ మరియు వీరా పురం అలాగే కొన్ని పట్టణ కేంద్రంలో సుడిగాలి పర్యటన చేస్తూ, బస్సులను ఆపి తనిఖీలు చేస్తున్నారు... నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేస్తున్న ఆర్టీఏ అధికారులు. స్కూల్ బస్సులు కండిషన్ లేకున్నా, ఫిట్నెస్ లేకుండా మరియు పర్మిషన్ లేకున్నా డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా రోడ్లపైకి అట్టి వాహనాలు వస్తే అలాగే స్కూల్ బస్ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేదే లేదన్న గద్వాల జిల్లా ఆర్టిఏ అధికారులు.స్కూల్ బస్ తనిఖీలలో భాగంగా విద్యార్థుల యోగక్షేమాలని అడిగి తెలుసుకుంటున్న ఆర్టిఏ అధికారులు రాములు






# మద్యం ప్రియులకు అడ్డాగా.. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్..!

● తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు.

● అధికారుల తీరును ఖండించిన ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ మాదిగ.



రామగుండం: రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖనికి గుండె కాయ లాంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత కొన్ని రోజులుగా వెజిటబుల్ మార్కెట్ అభివృద్ధిలో భాగంగా హోల్సేల్ వ్యాపారాలను నిర్వహించేందుకు కాలేజీ గ్రౌండ్ ను వినియోగిస్తున్నారు. ఇదే అదనుగా భావించి హోల్సేల్ వ్యాపారులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. కాలేజ్ గ్రౌండ్ తో పాటు పాఠశాల గదల ముందు విచ్చలవిడిగా వాహనాలను పార్కింగ్ చేస్తూ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. హోల్ సేల్ వ్యాపారం తెల్లవారుజాము నుండి ఉదయం 8 గంటల వరకు పూర్తి చేయాల్సి ఉండగా మధ్యాహ్నం వరకు కళాశాల ప్రారంభం అయిన తర్వాత కూడా వ్యాపారాలు చేస్తూ విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు ఆటంకం ఎదురవుతుందని దీనిపై వెంటనే అధికారులు సమయానుకూలంగా వ్యాపారాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎంఎస్ ఎఫ్ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ మాదిగ డిమాండ్ చేశారు. అంతేకాకుండా కళాశాల సమయాలలో కూడా ఇక్కడ అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందా, అనే విధంగా ప్రభుత్వ నిషేధిత గుట్కాలు విక్రయిస్తూ మద్యం ప్రియులు బాహాటంగా మద్యం సేవించడం విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తుందని, ప్రభుత్వాలు విద్యాసంస్థలు ఏర్పాటుచేసి అందులో విద్యాబుద్ధులు నేర్పిస్తుంటే విరుద్ధంగా ఇక్కడి ఆట స్థలంలో పట్టబాగలే మందుబాబులు మద్యం సేవించడం పాను, గుట్కా, సిగరెట్లు అమ్మడం ఇబ్బందికరంగా వాహనాలు పార్కింగ్ చేయడం లాంటి అసాంఘిక కార్యక్రమాలు నిత్యం జరుగుతున్నాయని, ఇలాంటి వాతావరణంలో విద్యార్థులు పక్కదారి పట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు దృష్టి పెట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ ప్రాంతంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సక్రమంగా వ్యాపారులు నిర్వహించుకునేలా, అసాంఘిక కార్యక్రమాలు నిషేధిత వస్తువుల విక్రయాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పోలీసులను కోరారు.







## ఒగ్గు డోలును కొట్టిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

అక్షర వేదం/యాదాద్రి భువనగిరి ఆగస్టు 11:యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం రోజున కురుమ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఒగ్గుడోలును కొట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.వీరితోపాటు కురుమ సంఘం సభ్యులు, కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు లక్షతొంబైవేల రూపాయల నగదు అందజేత

- నగదును అందచేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి

అక్షర వేదం/షాద్ నగర్, ఆగస్టు 11: తనతల్లి జ్ఞాపకార్థంగా ప్రథమ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గంలోని 38 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మొదటి రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఐదు వేల రూ.ల నగదును వంకాయల నారాయణరెడ్డి మరియు కుటుంబ సభ్యులు అందజేశారు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా లక్షతొంబైవేల రూపాయల నగదును విద్యార్థులకు అందజేయాలని కోరారు ప్రతిఏటా తన తల్లి జ్ఞాపకార్థంగా పదో తరగతి ఫలితాల్లో మొదటి రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఇలాగే ఐదు వేల రూపాయల నగదును అందజేస్తామని తెలిపారుబిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏంఎస్, నటరాజన్ మాజీ కౌన్సిలర్ యాదగిరి ఉన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

అక్షర వేదం/యాదాద్రి భువనగిరి ఆగస్టు 11: యాదాద్రి యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన అంకం నరసింహ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ ఆవుల సాయి యాదవ్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరశురాములు జన్మదిన వేడుకలు



అక్షర వేదం/రామన్నపేట ఆగస్టు 11: సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశరాములు గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపినారు.యాదాద్రి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్నవారు పరకాల అంజయ్య గౌడ్ హరిబాబు గౌడ్, గంగవరపు యాదయ్య గౌడ్, ఘనకాని శ్రీనివాస్ గౌడ్, కునూరు సుధాకర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# అక్రమ గ్యాస్ రీఫిలింగ్ దందాపై పోలీసుల నజర్

● గ్యాస్ స్టవ్ల సిలిండర్ల రిపేరు షాపుల్లో ఆకస్మిక తనిఖీలు ● గ్యాస్ స్టవ్‌లు, సిలిండర్ల రిపేర్ షాప్ యజమానుల బైండోవర్

● ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: సీఐ ఇంద్రసేనారెడ్డి



అక్షర వేదం/గోదావరిఖని: ఆగస్టు 11: రామగుండం పోలీస్ కమిషనర్, పెద్దపల్లి డిసిపి, గోదావరిఖని ఏసిపి ల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో కలిసి సోమవారం లక్ష్మి నగర్, మేదరి బస్తి రోడ్ లోని కొంతమంది గ్యాస్ స్టవ్ల సిలిండర్ల రిపేరు పేరుతో షాప్ లలో పెద్ద గ్యాస్ సిలెండర్ నుండి చిన్న సిలెండర్ లలో అక్రమంగా గ్యాస్ రీఫిలింగ్ చేస్తున్నారనే సమాచారం మేరకు ప్రజా భద్రతా చర్యలలో భాగంగా గ్యాస్ స్టవ్, సిలెండర్ వస్తువులకు సంబంధించిన షాపులని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... కొంతమంది షాపు యజమానులు, అక్రమార్జనకు అలవాటు పడి చట్ట విరుద్ధంగా పెద్ద సిలిండర్ ల నుండి గ్యాస్ రిపేర్ షాపు యజమానులు చిన్న సిలిండర్లలోకి, ఎలక్ట్రిక్ డిసి మోటార్ల ద్వారా పైపులు బిగించి కార్లలో గ్యాస్ రీఫిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలా గ్యాస్ నింపే క్రమంలో కొద్దిరోజుల క్రితం గ్యాస్లు సిలిండర్ నుండి మంటలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారని కొంతమంది వెంటనే స్పందించి మంటలు ఆర్పగలిగారని లేకుంటే పెద్ద ప్రమాదం జరిగేది అన్నారు. చట్ట విరుద్ధంగా సిలిండర్ ల నుంచి గ్యాస్ రీఫిలింగ్ చేయడం నేరం, వారికి సిలెండర్ లు అమ్మి సహకరించిన వారు కూడా నేరస్తులుగా పరిగణించబడతారు. ప్రజలు నివాసం, రద్దీగా ఉండే ప్రాంతాల్లో, షాప్ లలో నింపి ఉన్న గ్యాస్ సిలెండర్స్ నిల్వ చేయడం ప్రమాదకరమని, వాటిని గ్యాస్ గోదాం లలోనే ఉంచాలి. గ్యాస్ స్టవ్, సిలెండర్ షాప్ లలో రీఫిలింగ్ చేయడం అనేది ప్రమాదకరం. ఇలాంటి చట్ట విరుద్ధమైన పనులు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా భద్రతకు, జీవనానికి భంగం కలిగించే విధంగా భవిష్యత్తులో చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడకుండా, ప్రవర్తించకూడదని ముందస్తుగా గ్యాస్ స్టవ్ లు, సిలిండర్లు రిపేరు చేసే యజమాలను అందులో పని చేసే వారిని బైన్డోవర్ చేయడం జరిగిందని సిఐ ఒక ప్రకటనలో తెలిపారు.

# జిజిహెచ్‌లో మితిమీరుతున్న సిమ్స్ ప్రిన్సిపల్ జోక్యం: ఏఐఎస్ఎఫ్

● దళిత సిబ్బందిని తొలగిస్తున్న వైనం..

● రామగుండం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలి.

● మెడికల్ కళాశాలకు ప్రిన్సిపాలా.! ప్రభుత్వ దవఖాన సూపరిడెంటా.?

● సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ఆరోపించారు.




అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 11: రామగుండం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ.. రామగుండం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వారంలో మూడు రోజులు మాత్రమే కళాశాలకు వస్తున్నారని, మిగతా రోజుల సంగతి మాకు తెలియదని విద్యార్థులు చెప్పారని ఆయన అన్నారు. ప్రధానంగా విద్యార్థులకు పాఠాలు బోధించడానికి సరిపడు ప్రొఫెసర్లు లేనప్పటికీని, ప్రిన్సిపాల్ గా పాఠాలు బోధించకుండా, ప్రొఫెసర్ల కొరతపై దృష్టి పెట్టకుండా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యార్థులకు నాణ్యమైన పాఠాలు బోధించి పోటీ తత్వాన్ని పెంపొందించి తెలంగాణ రాష్ట్రంలోనే రామగుండం మెడికల్ కళాశాలను మొట్టమొదటి స్థానంలో నిలిపి చరిత్ర సృష్టించే అవకాశం ఉన్నప్పటికీని ఇవేమీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అసలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాలా! ప్రభుత్వ దవఖాన సూపరిడెంటా!! అని ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ దవఖానలో విధులు నిర్వహించే కొంతమంది దళిత సిబ్బందిని కక్షపూరితంగా సస్పెండ్ చేయడం జరుగుతున్నది, ప్రభుత్వ దవఖానకు, ప్రిన్సిపాల్ కి ఏం సంబంధం ఉన్నదని, సస్పెండ్ చేసిన వారిని యుద్ధ ప్రాతిపాదికన ఉద్యోగంలో తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నియమ నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తూ, ప్రభుత్వ దవఖానలో జోక్యం చేసుకుంటున్న ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవా లని, లేకపోతే పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని, కార్యాలయాలు ముట్టడిస్తామని ఆయన హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో గోడిసెల ప్రణీత్ , అక్కపాక సాయి చరణ్, జశ్వంత్, సజన్, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర వేదం/మంచిర్యాల ఆగస్టు 11: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సంగమల్లయ్యపల్లె గ్రామానికి చెందిన ఎం. వెంకటేశం తన ఇల్లు కూలిపోయినందున రికార్డుల నుండి ఇంటి నెంబర్ తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన దుర్గం మోహన్ తాను నెన్నెల మండలం నెన్నెల శివారులో కొనుగోలు చేసిన భూమికి తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన చింతం నారాయణ తనకు బట్వాన్ పల్లి శివారులో గల భూమికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం సుంకరిపల్లి కాలనీకి చెందిన దుర్గం భాగ్య దినసరి కూలీ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మాల మహానాడు ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం తీసుకువచ్చిన షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ శాఖ ప్రతినిధులు తమ దరఖాస్తులో శ్రీరాంపూర్ ప్రాంతంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణంలోని 10, 28 వార్డులో గల మారుతీ నగర్ రోడ్ నం.2 కాలనీవాసులు తమ ప్రాంతంలో గల హనుమాన్ మందిర్ వెనుక నాలా వంకరగా ఉండడంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని, నాలాను ఎలాంటి వంకలు లేకుండా సరిచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన కోట మల్లయ్య తాను గత 35 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇల్లు వేరొకరి పేరిట మార్పు జరిగిందని, ఈ విషయమై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం ఆర్ కె 6, కృష్ణ కాలనీకి చెందిన హరీష్ శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్ కె 6 లో గల సి టైప్ క్వార్టర్లకు సంబంధించి మురుగునీటి సెప్టిక్ ట్యాంక్ పగిలిన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రతినిధి సికిందర్ తన దరఖాస్తులో చెన్నూర్ లో షెడ్యూల్డ్ కులాల కళాశాల, బాలుర వసతి గృహం, బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన మామిడి రాజశేఖర్ దివ్యాంగుడు అయిన తాను ఇంటర్ పూర్తి చేసి ఎం. ఎల్. టి. 1 సంవత్సరం శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామానికి చెందిన ఎంబడి జ్యోతి తన భర్త చనిపోయాడని, నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తన దరఖాస్తులో నస్పూర్ శివారులో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశభక్తిని చాటుదాం కార్యక్రమం

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ఆగస్టు/11:** ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి ఎమ్మెల్యే గద్వాల జిల్లా కేంద్రంలోని బాల భావన నందు ప్రజానాట్యమండలి వారి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా దేశభక్తిని చాటుదాం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ హాజరయ్యారు.స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను వెలుగు తీసే విధంగా ప్రతిభా పోటీలను నిర్వహించారు వారికే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.వివిధ పాఠశాలలను విద్యార్థులు నృత్య ప్రదర్శన ను ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ వీక్షించారు ఎమ్మెల్యే కి జిల్లా కలెక్టర్ కి ప్రజానాట్యమండలి వారు జ్ఞాపకం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల, కళాశాలలోని గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటో ప్రశాంత పత్రం అందజేశారు ప్రజా నాట్యమండలి వారి ఆధ్వర్యంలో స్వాతంత్రం దినోత్సవ సందర్భంగా దేశభక్తిని చాటుదాం మీ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను గుర్తించిన ప్రస్తుతం సమాజంలో సెల్ లాభాలు నష్టాలు, నేటి యువత మాదక ద్రవ్యాలు నివారణ చర్యలు అంశాల పైన విద్యార్థులలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం మంచి ఆలోచన అని పేర్కొన్నారు కమ్యూనిస్టు భావజాల తో ఉన్న వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తారు అనుకున్నా కానీ ఇలాంటి మంచి కార్యక్రమాలు కూడా నిర్వహించడం చాలా సంతోషంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు.ప్రస్తుతం సమాజంలో సెల్ ఫోన్ ద్వారా వాడడం ద్వారా నలుగురు కుచ్చున్నప్పుడు నలుగురు నాలుగు రకాల సెల్ ఫోన్లు ను ఉపయోగించుకొని మానవ సంబంధాలకు దూరంగా దూరమవుతున్నాయి దీనివల్ల విద్యార్థులకు కూడా సెల్ ఫోన్లు ఎక్కువ వాడిన వల్ల సెల్ ఫోన్ లో వాడడంలో చెడు








గ్రహించడం కూడా జరుగుతుంది. దీనిపట్ల మంచి ఏమిటి చెడు ఏమిటి విషయాలపై ప్రజలకు విద్యార్థులకు తెలియజేశారు ఇలాంటి అంశంలో తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అదేవిధంగా ప్రస్తుతం నేటి యువత చెడు అలవాటుకు మాదక ద్రవ్యాలు సేవిస్తూ ఇటీవలే టీవీలో వీక్షించాను. ఇలాంటి విషయాల పైన కూడా ప్రజల్లో అవగాహన కల్పించాలి అనే అంశం పైన కూడా విద్యార్థుల్లో అవగాహన ఉండాలని విద్యార్థులకు చెడు మార్గపై కు వెళ్లకుండా మంచి మార్గపు వైపు వెళ్లే విధంగా దేశభక్తి క్రమశిక్షణ చదువు పట్ల ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది.ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు క్రీడారంగంలో సంస్కృతిక సాంప్రదాయ రంగంలో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి అన్ని రంగాలలో కూడా రాణించాలని కోరారు భవిష్యత్తులో బాల భవన్ లాగానే 500 మంది ఒక కార్యక్రమం నిర్వహించడానికి ఆడిటోరియం కూడా త్వరలో అన్ని రంగులతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. త్వరలోనే పూర్తిగా నిర్మాణం చేసి ప్రజల్లోకి అందుబాటులో తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రజా నాట్యమండలి వారి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా దేశభక్తిని చాటుదాం సందర్భంగా ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, సెల్ ఫోన్ వాడడం లాభనష్టాలు గ్రామీణ జీవనం, అంశాల పైన పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లోని ప్రతిభను బయట తీయడం ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు ఇలాంటి పోటీ పరీక్షలో కూడా పాల్గొనాలని ఈ కార్యక్రమం నిర్వహించిన ప్రజానాట్యమండలికి ప్రభుత్వం తరఫున సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.గద్వాల బాలభావన్ లో చాలామంది విద్యార్థి విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలు నేర్చుకొని వివిధ స్టేజీల పైన వేదికల పైన నాట్య ప్రదర్శనలు పిచ్చి గద్వాలకు ప్రసిద్ధిని చెందే విధంగా కృషి చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో ఎంతో చక్కటి ప్రదర్శన ఇవ్వడం జరుగుతుంది. ఈరోజు చాలా బిజీగా ఉన్నా కూడా బాల భవన్ కార్యక్రమాన్ని విద్యార్థులతో కాసేపు విద్యార్థి విద్యార్థులకు కలుపుదామని ఈ కార్యక్రమం కు హాజరు కావడం జరిగింది అని తెలిపారు.ప్రస్తుతం సమాజంలో సెల్ ఫోన్ వాడడం వల్ల భవిష్యత్తులో ఇలాంటి లాభాలు నష్టాలు ఉన్నాయో వాటిపైన వ్యాసరచన పోటీలు నిర్వహించడం మాదక ద్రవ్యాలు - నివారణ చర్యలు అంశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం దీనివల్ల విద్యార్థులు మేధాశక్తి పెరుగుతుంది విద్యార్థులు మరింత సమాచారం తెలియడం జరుగుతుంది. ఇలాంటి కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుంచి ప్రభుత్వం నుండి కూడా భవిష్యత్తులో స్వతంత్ర దినోత్సవ, రిపబ్లిక్ డే సందర్భంగా ఏర్పాటుచేసి విద్యార్థుల యొక్క ప్రతిభను నైపుణ్యాన్ని ప్రోత్సహించే విధంగా కృషి చేస్తానని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు లు ప్రజానాట్యాల మండలి వారు మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు అన్ని రంగాల్లో కూడా రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, నాయకులు ధర్మ నాయుడు రామాంజనేయులు గంట రమేష్,నాగేంద్ర యాదవ్, లక్ష్మన్న వీరేష్ , పరశురాముడు , జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ నోడల్ అధికారి హృదయ రాజ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు నాయుడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి.. ఆకలి..!

**అక్షర వేదం :-ఆగష్టు 11 :** జీవం పోసుకున్న ఏ ప్రాణికైనా తొట్ట తొలి పరిచయం అయ్యేది ఆకలి! ఈ క్షణంలోంచి మరో క్షణంలోకి ప్రవహించే ప్రతి క్షణం శక్తిని వినియోగించే ప్రయాణిస్తుంది. ఆవు కడుపులోంచి అప్పుడే బయటికొచ్చిన లేగదూడ శ్వాసించిన మరుసటి క్షణంలోనే పాలధారలు నిండిన పొదుగు వైపు మోర చాస్తుంది. ఆకలి అవసరమై, అత్యవసరమై దానికి దారి చూపిస్తుంది. అందుచేత అమ్మ కన్నా ముందే ఆకలే బతుకు దారిని చూపే ఆదిమ గురువు అని మనం నిర్ద్వంద్వంగా తీర్మానించవొచ్చు. ఆకలికి అన్వేషణకీ, ఆకలికి ఆవిష్కరణకీ, ఆకలికి ఆచరణకీ ఆదినుంచీ అవినాభావ సంబంధం ఉంది. ఆకలి ప్రకృతి సహజమే కాదుబీ ప్రప్రథమ ఆరోగ్య లక్షణం కూడా. ఆకలితో అల్లాడని ప్రజలు ఉన్న దేశాన్ని సంపన్నదేశం అనొచ్చోలేదో కానీ, సంతోష దేశం అని మాత్రం కచ్చితంగా పేర్కొనవొచ్చు.ప్రపంచంలో ఆకలితో నకనకలాడే అన్నార్తులు ఉండకూడదన్న భావనతోనే మానవతా సూత్రాలు ఉద్భవించాయి. సాటి జనం క్షుద్బాధను చల్లార్చే మానవీయ దృక్పథంలోంచే అనేకమంది మహానుభావులు పుట్టుకొచ్చారు. "భరత ఖండంబు చక్కని పాడియావు/ హిందువులు లేగదూడలై యేడ్చుచుండ/ తెల్లవారను గడుసరి గొల్లవారు/ పితుకుచున్నారు మూతులు బిగియగట్టి" అని భారతీయుల ఆకలి గురించి, బ్రిటీషు పాలకుల దోపిడీ గురించి బాధపడ్డారు తెలుగు కవి చిలకమర్తి. ఇలా ఒకరి ఆకలికి, ఆవేదనకీ మరొకరు కారణమైనప్పుడు తిరుగుబాట్లు పుట్టుకొస్తాయి. ఉద్యమాలు వెల్లువెత్తుతాయి. ప్రపంచంలోని




అత్యధిక ప్రజల అస్తవ్యస్త పరిస్థితికి, ఆకలి దారిద్ర్యాలకు శ్రమదోపిడీ కారణమని మొట్టమొదట సశాస్త్రీయంగా చెప్పినవాడు కారల్ మార్క్స్. "ఆకలి మంటల మలమలలాడే అనాథలందరు లేవండోయ్!" అంటూ ఆయనిచ్చిన పిలుపు ప్రపంచ ప్రజలను ఉత్తేజితులను చేసింది. చేస్తూ ఉంది.ఆకలి కేవలం ఆహార సంబంధిగానే ఉండదు కొంతమందికి. కొందరికి అంతు లేని సంపద మీద ఆకలి. కొండలు కోనలూ గనులూ పచ్చని వనాలూ %% అన్నిటినీ మింగేసేంత ఆకలిలో ఉంటారు. కొందరికి అధికారం మీద తీవ్రమైన ఆకలి. వాళ్లకు వీళ్లూ, వీళ్లకు వాళ్లూ సహకరించుకొని ఒకరి ఆకలిని మరొకరు తీర్చుకుంటూ ఉంటారు. మతాల మధ్య చిచ్చు పెట్టి, ఆ మంటల్లో చలికాచుకునే ఉన్మాదపు ఆకలి కొంతమందికి ఉంటుంది. శాంతి, సామరస్యం, సహనం, సౌభ్రాతృత్వం వంటి దినుసులు వాళ్లకసలు పడవు. ఈ తరహా విపరీత ఆకళ్ళను అరికట్టి, సమాజాన్ని ఆరోగ్యకరమైన దారిలో పెట్టాలంటే- ప్రజలే చైతన్యంతో తగిన చికిత్స అందించాల్సి ఉంటుంది.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడు టారిఫ్‌ల ఆకలితో అల్లాడిపోతుంటే- అంతకన్నా ముందునుంచే ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు దురాక్రమణ యుద్ధాకలితో దహించుకుపోతున్నాడు. అనేక దేశాలూ, ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు హితవు చెబుతున్నా- అతడి యుద్ధ జ్వలనం చల్లారటం లేదు. 2023 అక్టోబరు నుంచి ఇప్పటివరకూ పాలస్తీనా మీదా, గాజా ప్రాంతం మీదా ఎడతెగని దాడులు చేసి, 67 వేల మందికి పైగా ప్రజలను పొట్టన పెట్టుకున్నాడు. యుద్ధ సూత్రాలకు అన్ని విధాలా చెల్లు చీటీ రాసి, నేరుగా ప్రజల మీద బాంబులు కురిపించాడు. పాఠశాలల మీద, ఆసుపత్రుల మీద, యుద్ధ బాధితులు తలదాచుకున్న శిబిరాల మీదా కర్కశంగా బాంబులు కురిపించి, యుద్ధట్యాంకులు నడిపించి రక్తదాహం తీర్చుకున్నాడు. ఇజ్రాయిల్ తాను అమానవీయంగా పేట్రేగిపోవటంతో పాటు ప్రపంచ దేశాల మానవతా సాయం గాజా ప్రజలకు అందకుండా అడ్డుకుంటోంది. వేలాది ఆహార ట్రక్కులను అడ్డగించింది. ఆహార పదార్థాలతో వచ్చిన ఓడలను అటకాయించి, వెనక్కు పంపేసింది. ఫలితంగా లక్షలాది మంది పాలస్తీనా పిల్లలూ ఆకలితో అల్లాడిపోతున్నారు. ఆధునిక కాలంలో ఇంతకుమించిన అనాగరిక, అమానుష దుష్కృత్యం మరొకటి లేదు. 'హమాస్ ఉగ్రవాదులే మా లక్ష్యం' అంటూ మొదలైన ఇజ్రాయేల్ యుద్ధాకలి ఇప్పుడు గాజాను సర్వ నాశనం చేసే దిశగా సాగుతోంది. "గాజాను స్వాధీనం చేసుకుంటాం" అని నిర్భయంగా, నిరంకుశంగా నెతన్యాహు ప్రభుత్వం ప్రకటించింది. ఆకలి అన్నార్తులనే బాధకు గురి చేస్తుంది. యుద్ధాకలి, దురాక్రమణ ఆకలి ఆరంభంలోనే సత్యాన్ని, మానవత్వాన్ని మింగేస్తాయి. అన్నార్తులను సృష్టిస్తాయి. మనుషులం అనుకున్న ఏ ఒక్కరూ ఈ పరిస్థితిని సహించకూడదు.

## మెడికల్ కళాశాల హాస్టల్ భవనాలు వెంటనే ప్రారంభించాలి

● మెడికల్ కళాశాలలోని సమస్యలు పరిష్కారించాలి.. ● ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు

**అక్షర వేదం/మహబూబాబాద్ ఆగస్టు 11:** ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ముందు ధర్నా.అనంతరం సంబందిత రోడ్లు భవనాల శాఖ అధికారులతో చర్చలు,త్వరగా హాస్టల్ ప్రారంబిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.హాస్టల్లు ప్రారంబించకపోతే ,మెడికల్ కళాశాల విద్యార్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయము ముందు ధర్నా చేస్తాం అని ఎస్.ఎఫ్.ఐ నేతలు అన్నారు. జిల్లా ఉపాద్యాక్షులు బానోత్ సింహాద్రి, మహబూబాబాద్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు భాషాపాక పవన్,గుండ్ల రాకేష్, పట్టణ నాయకులు మహేష్,వినోద్ ,యాకన్న,వీరన్న,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి చేతులమీదుగా అర్హులందరికీ రేషన్ కార్డులు

**అక్షర వేదం/కాటారం, ఆగష్టు 11:**పేద వారు కడుపు నిండా నాలుగు ముద్దలు తినాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ ఎం గార్డెన్ లో కాటారం డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీదర్ బాబు మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలం పాటు పేద కుటుంబానికి ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. మా ప్రభుత్వం మార్పు కోరుతావున్నదని,అందుకే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 277 రేషన్ దుకాణాల ద్వారా అలాగే కాటారం డివిజన్ లోని 101 దుకాణాల ద్వారా నిరుపేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో 60,438 మంది నూతన కుటుంబ సభ్యులు జత చేయడం ద్వారా ప్రతి నెలా 362 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ పథకం పేదవారి జీవితాల్లో మార్పు తెచ్చే పదకమని తెలిపారు. పేద ప్రజల జీవితాల్లో ప్రభుత్వం మార్పు కోరుకుంతుందని తెలిపారు.జిల్లాలో రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ నడుస్తున్నామని, గత ప్రభుత్వంలో బిల్లు కట్టక పోతే కనెక్షన్ కట్ చేశారన్నారు.పేద కుటుంబానికి ఇబ్బంది జరగ కూడదని ప్రభుత్వం ఏర్పాటు కాగానే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద 52 వేల కుటుంబాలకు 26 కోట్లు రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం మంజూరు చేసి నట్లు తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని మన్నారు.ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టి అందిస్తామని విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ రెండు పడక గదుల ఇండ్లు ఇస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి దశలో 3500 ఇండ్లు మంజూరు చేశామని, రానున్న రోజుల్లో



ఇంటి స్థలం లేని వారికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద 9 రోజులలో 9 వేల కోట్లు ఇచ్చామని, 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణం మాఫీ చేశామని, 75 వేలు కోట్ల రూపాయలు రైతు సంక్షేమానికి ఖర్చు చేశామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం అప్పులు చేసిన రాష్ట్రాన్ని సంక్షేమ వైపు నడిపిస్తున్నామని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం,రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదం ఈ ప్రభుత్వానికి ఉండాలని సూచించారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోముందుకు తీసుకు వెళతామని తెలిపారు.విద్యా వ్యవస్థను సైతం బలోపేతం చేస్తూ ఈ ప్రాంత విద్యార్థులకు 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించబోతున్నామని తెలిపారు. దేశ స్థాయిలో ఘన కీర్తి కలిగించేలా సరస్వతి పుష్కరాలు నిర్వహించామన్నారు.ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉండాలి,మా నాన్న శ్రీపాదరావు ఆశయ సాధన కు కృషి చేస్తున్నామని వివరించారు.ఈ ప్రాంత మహిళలకు, యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మేం పని చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ లోరేషన్ డీలర్లు ఒక్క కేజీ కూడా తూకంలో తక్కువ కాకుండా పంపిణీ చేయాలనిఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎస్ఓ కిరణ్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న యువకులను పట్టుకున్న పోలీసులు




**అక్షర వేదం/మంథని, ఆగస్టు11:** గంజాయి తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులను మంథని పోలీసులు పక్క సమాచారంతో సోమవారం రోజున పట్టుకున్నారు.ఇందులో ఇద్దరు మైనర్లు కాగ,ముగ్గురు యువకులు.మహారాష్ట్ర లోని సిర్వోంచ నుండి ముగ్గురు యువకులు,మంథని చెందిన మరో ఇద్దరు మైనర్ యువకులను ప్రోత్సహించి గంజాయి రవాణా చేపిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.మంథని మండలం ఎక్లాస్పూర్ గాడుదలగండి గుట్టపై మాటు వేసి ద్విచక్ర వాహనం పై తరలిస్తున్న 2.23 కిలోల గంజాయిని తరలిస్తున్న మైనర్ వ్యక్తులను పట్టుకొని విచారించగా గంజాయి ముటా గుట్టు రట్టయింది.వారి వద్ద నుండి ఒక ద్విచక్రవాహనం, రెండు కత్తులు,మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పోలీసులు వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.ఈ సందర్భంగా మంథని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్ మాట్లాడుతూ ఈ కేసులో మైనర్లు మారణాయుధాలతో అక్రమ గంజాయి రవాణా చేయడం కొత్తగా ఉందని తల్లిదండ్రులు తమ పిల్లలపై రోజులో కొన్ని నిమిషాలైనా పిల్లల కోసం కేటాయించి వారి కదలికలను గుర్తించాలన్నారు. లేనీ ఎడల వారి పిల్లల ప్రవర్తనపై తమకు సమాచారం అందిస్తే ఆ పిల్లలను కౌన్సిలింగ్ నిర్వహించి చెడు అలవాట్లకు దూరంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు, మంథని ఎస్ఐ డి రమేష్ మంథని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# రైతులను బలోపేతం చేసే దిశగా పటిష్ట చర్యలు: మంత్రి శ్రీధర్ బాబు

**● గ్రీన్ ఎనర్జీ పాలసీ క్రింద పెద్దపల్లి జిల్లాలో పి.ఏ.సి.ఎస్ ద్వారా 4 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ● 4 నెలల కాలంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ పనులు పూర్తి ● మంథని మండలం గుంజపడుగు గ్రామం వద్ద 2 కోట్ల 90 లక్షల రూపాయలతో పీఎం కుసుమ్ ద్వారా ప్యాక్స్ ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**

**అక్షర వేదం/మంథని, ఆగస్టు-11:** రైతులను బలోపేతం చేసే దిశగా సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అనుబంధ రంగాల అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.సోమవారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు లతో కలిసి మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వేరు హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 7 కోట్ల రూపాయలతో 5 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న రెండు గోదాములకు, గుంజపడుగు గ్రామంలో 2 కోట్ల 90 లక్షల రూపాయలతో పీఎం కుసుమ్ ద్వారా ప్యాక్స్ ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ



సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో గుంజపడుగు శివారులో పి.ఎం కుసుమ్ క్రింద 3.5 కోట్ల రూపాయలతో 1 మెగా వాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మన పెద్దపల్లి జిల్లాలో నంది మేడారం, కాల్వ శ్రీరాంపూర్, అప్పన్న పేట, మంథని ప్రాంతాలలో 1 మెగా వాట్ చోప్పున ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 4 నెలల కాలంలో ఈ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం, గ్రిడ్ కనెక్షన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. చిల్లపల్లి గ్రామంలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాము లను 7 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. గుంజపడుగు ప్రాంతంలో సహకార బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఆర్.బి.ఐ కు పంపాలని మంత్రి సూచించారు. సహకార శాఖ లో 20 సంవత్సరాల కాలంగా తన వంతు కృషి చేస్తున్న కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతు సోదరులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అనుబంధ రంగాలైన గోదాముల నిర్మాణం, పి.ఏ.సి.ఎస్ ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు నువ్వంటే కార్యక్రమాల వల్ల రైతులను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల అమలులో స్థానిక ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ గౌడ్, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ తెలపండి

**● ఆయన ఆరోగ్యంపై మాకు ఆందోళనగా ఉంది ● ఆయనతో మాట్లాడాలని అనుకున్నా సాధ్యం కాలేదు ● హోంమంత్రి అమిత్ షాకు శివసేన ఎంపి సంజయ్ రౌత్ లేఖ**



**న్యూఢిల్లీ,ఆగస్ట్11:** రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడం ఆచూకీ చెప్పాలంటూ శివసేన నేత సంజయ్రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆయనతో సంప్రదించాలని చూసినా ఆయన ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామా దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- ఆయన చెప్పినప్పటికీ.. దీనిపై విపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల వేళ తాజాగా శివసేన (యూబీటీ-) సీనియర్ నేత సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. మన మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడున్నారన్న దానిపై ఎలాంటి సమాచారం లేదు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలపై స్పష్టత రావట్లేదు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం. ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. సుప్రీంకోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళనలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. గతవారం పలువురు విపక్ష నేతలు కూడా ధన్‌ఖడ్ సమాచారం కోసం కేంద్రాన్ని ప్రశ్నించారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు.

# చర్చి కేంద్రంగా రాజకీయ చదరంగం



బలవంతంగా మతమార్పిడి, మానవ అక్రమ రవాణా నేరారోపణలపై కేరళకు చెందిన ఇద్దరు నన్స్ (క్రైస్తవ సన్యాసినులు)ను చత్తీస్‌గఢ్ పోలీసులు జులై 25న అరెస్టు చేశారు. దీంతో విపక్షాలు తీవ్ర నిరసన పాటించడం ప్రారంభించాయి. తూర్పు, పడమరలుగా ఉండే ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ పార్టీలు అత్యవసర ఐక్యతను ప్రదర్శించాయి. ప్రత్యేక ప్రతినిధి వర్గాలను చత్తీస్‌గఢ్‌కు పంపాయి. చత్తీస్‌గఢ్‌లో బిజెపి ప్రభుత్వమే ఉన్నప్పటికీ, వారి భజరంగదళ్ మూకల నిర్వాకం వల్లనే ఈ అరెస్టులు జరిగినప్పటికీ కేరళ బిజెపి మాత్రం ఈ సంఘటనపై రాజకీయంగా ఒక ప్రతినిధి బృందాన్ని చత్తీస్‌గఢ్‌కు పంపింది. మొత్తం మీద వీరందరి ప్రయత్నాల ఫలితంగా చివరకు ఎన్ఐఎ కోర్టు ఇద్దరు నన్‌లకు బెయిల్ మంజూరు చేసింది.కేరళకు చెందిన క్రైస్తవ మిషనరీలకు ఉత్తరాదిలో చట్టపరమైన ఇబ్బందులు, అకారణ శత్రుత్వం ఎదురు కావడం ఇది మొట్టమొదటిసారి కాదు. అయితే ఈ కేసులో ప్రత్యేకంగా తీవ్ర రాజకీయ ప్రతిధ్వని, బలమైన స్పందన లభించడానికి కారణం ఆ నన్స్ కేథలిక్కులు. కొన్ని నెలల్లో కేరళ స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేథలిక్ నన్స్‌ను నిర్బంధంలో ఉంచడం ఆగ్రహావేశాలకు దారితీసింది. కేరళలో హిందువులు, ముస్లింలు, తరువాత మూడో భారీ సామాజిక వర్గం క్రైస్తవులే. ముఖ్యంగా కేథలిక్ క్రైస్తవుల ప్రభావం చెప్పుకోతగినంతగా ఉంటోంది. విద్యారంగం, ఆరోగ్య భద్రత, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లోనే కాదు, రాజకీయాల్లో, పాలనా విధానాల్లో కూడా వారి ప్రాముఖ్యత కనిపిస్తోంది.గత కొన్ని సంవత్సరాలుగా ఈ సామాజిక వర్గం రాజకీయ కార్యకలాపాలతో నిమగ్నమైంది. భారీ ఎత్తున యువత పశ్చిమ దేశాలకు వలసపోతుండడం, తదితర సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తోంది. రాజకీయాలపై చర్చికి పట్టు ఎంత ఉందో అస్పష్టమే అయినప్పటికీ చత్తీస్‌గఢ్ సమస్య చర్చిని తిరిగి రాజకీయ ప్రభావం వైపు మళ్లిస్తోంది.

# ఇసి స్వతంత్రతపై నీలినీడలు

గత లోకసభ ఎన్నికల్లో జరిగిన అవకతవకలపై రాహుల్ గాంధీ ఢిల్లీలో ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. ఎన్నికల కమిషన్, బిజెపి కుమ్మక్కై ఎన్నికల అక్రమాలకు పాల్పడి ప్రజా తీర్పును అపహాస్యం చేశాయని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీ జరిగినట్లు రాహుల్ గాంధీ పిపిటి ద్వారా బహిర్గతపరిచిన అంశాలు ప్రజాస్వామ్య వాదులను, మేధావులను, విశ్లేషకులను దిగ్భ్రాంతికి గురిచేశాయి. కర్ణాటకలోని బెంగళూర్ సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో రాహుల్ గాంధీ బయటపెట్టిన ఎన్నికల అక్రమాలు భారత ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి జీవనాడి వంటి ఓటు హక్కును అపహాస్యం పాలు చేసేలా బయటపడిన సంఘటనల పట్ల ప్రజలు విస్తుపోతున్నారు.ఓట్ల దొంగతనానికి పాల్పడి దేశంలోని అనేక లోకసభ స్థానాలను ఎన్నికల కమిషన్ మద్దతుతో బిజెపి గెలుచుకుని నిజమైన ప్రజాతీర్పును మంటగలిపిందని . రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. మహా దేవపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో నకిలీ ఓటర్లు, గుర్తింపు లేని చిరునామాలు, పెద్ద మొత్తంలో ఓటర్లు ఒకే అడ్రస్‌లో ఉండటం, ఫోటో గుర్తించేలా లేని ఓటర్లు, ఫామ్ 16 దుర్వినియోగపరచటం లాంటి ఐదు అంశాలతో ఎన్నికల కమిషన్, బిజెపిలు ఎన్నికల ఫలితాలు తారుమారు చేసిన వైనాన్ని రాహుల్ ఎండగట్టాడు. రాహుల్ గాంధీ టీం మ్యాన్యువల్‌గా ఇసి ఇచ్చిన వేల కొలది ఓటర్ జాబితాలను గత కొన్నాళ్లుగా విశ్లేషించినట్లు అతని మాటలతో తెలుస్తోంది. మహాదేవపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో నకిలీ ఓటర్లు 11,965 మంది, గుర్తింపు లేని చిరునామాలలో 40,009 మంది ఓటర్లు, ఒకే అడ్రస్‌లో ఉన్న ఓటర్లు 10,452 మంది, ఫోటో గుర్తింపు లేని ఓటర్లు 4,132 మంది, ఫామ్ 6ను దుర్వినియోగపరచిన వారు 33,692 మంది ఉన్నారన్నారు.మొత్తం 1,00,250 నకిలీ ఓట్లు ఉన్నట్లు తేల్చిచెప్పడంతో ఎన్నికల కమిషన్ పనితీరుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. బెంగళూర్ సెంట్రల్ లోకసభ నియోజకవర్గ పరిధిలోగల ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీకి 82,000 మెజారిటీ వచ్చింది. మిగిలిన మహాదేవపుర సెగ్మెంటులో బిజెపికి ఒక లక్ష 1,14,046 ఓట్ల మెజారిటీ రావడంతో 32,707 ఓట్ల మెజారిటీతో బిజెపి గెలిచింది. ఈ సెగ్మెంట్‌లో ఓ సింగిల్ బెడ్ రూమ్ ఇంటి చిరునామాపై 80 మంది, ఒకే గది ఉన్న మరో ఇంటిలో 46 మంది ఓటర్లు ఉన్నట్లు తేలడంతో ఎన్నికల అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో కళ్లకు కడుతున్నాయి.కంప్యూటర్లలో సులభంగా విశ్లేషించేందుకు అనువుగా ఉండే డిజిటల్ ఓటర్ల జాబితాలను ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరితే తిరస్కరించడాన్ని పలువురు ఆక్షేపిస్తున్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకుంటున్న ప్రస్తుత తరుణంలో డిజిటల్ ఓటర్ల జాబితాలు పబ్లిక్ డొమైన్‌లో ఉంటే ఓటర్ల జాబితాలలో ఉండే లొసుగులు బయట పడతాయనే ఉద్దేశంతోనే ఎన్నికల కమిషన్ నిరాకరిస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. దేశంలోని ఒక్క మహాదేవపుర అసెంబ్లీ పరిధిలోనే ఇన్ని అక్రమాలు జరిగితే దేశవ్యాప్తంగా మరెన్నో అవకతవకలతో ప్రజాతీర్పుకు పాడె కడుతున్నారన్న అనుమానాలు ప్రజలలో వస్తున్నాయి. ఎన్నికల కమిషనర్ల నియామకపు బిల్లు 2023 డిసెంబర్ లో పార్లమెంట్ ఆమోదం పొందిన తరువాత భారత ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తాడు. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం పార్లమెంట్ ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని రాజ్యాంగ నిబంధన ఆదేశించిన చట్టం రూపుదిద్దుకోలేదు. 1991లో పార్లమెంటు ఎన్నికల కమిషన్




చట్టాన్ని ఆమోదించింది. ఇందులో కేవలం ఎన్నికల కమిషనర్ల వేతనం, సేవా నిబంధనలు మాత్రమే ఆమోదం పొందాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియకు అవకాశం కల్పించలేదు. ప్రధానమంత్రి సిఫార్సుల మేరకే రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్ల నియామకాలు చేస్తున్నాడు. సుప్రీం కోర్టు అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2023 కేసులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల కమిషనర్లను నియమించడానికి పార్లమెంటు చట్టాన్ని రూపొందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొంది. ప్రధానమంత్రి, లోకసభలో ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తి తో కూడిన కమిటీ సలహా మేరకు రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమించాలని జస్టిస్ కెఎం జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆదేశించింది.సుప్రీంకోర్టు ఆదేశాలు రుచించని ప్రభుత్వం ఆగమేఘాలపై ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సేవా నిబంధనలకు సంబంధించిన బిల్లు తయారు చేసింది. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి గతంలో గోస్వామి కమిటీ, లా కమిషన్ సూచనలు, సుప్రీం కోర్టు 2023లో చేసిన ఆదేశాలను ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఎన్నికల కమిషనర్ల నియామక బిల్లు 2023 డిసెంబర్ 12న రాజ్యసభ, డిసెంబర్ 21వ తేదీన లోకసభ ఆమోదంతో చట్టంగా అమల్లోకి వచ్చింది. చట్టం ప్రకారం సెలక్షన్ కమిటీ సిఫార్సు మేరకు ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తాడు. సెలక్షన్ కమిటీలో ప్రధానమంత్రి, కేబినెట్ మంత్రి, లోకసభలో ప్రతిపక్ష నాయకుడు ఉంటారు. దీని ప్రకారం ప్రభుత్వం (ప్రధానమంత్రి, కేబినెట్ మంత్రి) సూచించిన వ్యక్తులే ఎన్నికల కమిషనర్లుగా నియామకం అవుతారు.సెలక్షన్ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేబినెట్ మంత్రికి స్థానం కల్పించడంలోని నైతికతనే రాహుల్ గాంధీ గతంలో ప్రశ్నించడం జరిగింది. ముగ్గురు సభ్యులలో మెజారిటీ సూత్రం ప్రకారం ప్రతిపక్ష నాయకుడి సూచనకు అర్థమే లేకుండాపోతోంది. కేంద్ర ప్రభుత్వం తనకు నచ్చిన వ్యక్తులనే ఎన్నికల కమిషనర్లుగా నియమించుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఇది ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని దెబ్బ తీస్తుందని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. గతంలో రాహుల్ గాంధీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన అక్రమాల అవకతవకలపై ప్రశ్నించినప్పటికీ ఎన్నికల కమిషన్ నుంచి సరైన సమాధానం రాలేదు. రాహుల్ గాంధీ ఇదివరకు చేసిన విశ్లేషణ ప్రకారం 2019 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల్లో నమోదైన ఓటర్ల సంఖ్య 8.98 కోట్లు. 2024 లోకసభ ఎన్నికల నాటికి ఆ సంఖ్య 9.29 కోట్లకు పెరిగింది.



# సినిమా వేరు.. వ్యక్తిగతం వేరు: రష్మిక

సామాజిక మాధ్యమాల్లో ఎన్ని విమర్శలు ఎదురైనప్పటికీ దృఢంగా ఉండి.. నా కెరీర్‌పైనే దృష్టి పెడుతున్నానని అందాల తార రష్మిక అంటోంది. 'పుష్ప 2', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరుమీదుందీ భామ. ప్రస్తుతం మహిళా ప్రాధాన్య కథలతో బిజీగా గడుపుతున్న ఆమె.. తన భావోద్వేగాలను ప్రజల ముందు ప్రదర్శించడానికి ఇష్టపడనని అంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక మాట్లాడుతూ.. నేను ఒక నటిని. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. నేను ఇంట్లో ఎలా ఉంటానో చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. చాలా ఎమోషనల్ పర్సన్‌ని నేను. కానీ నేను నా భావోద్వేగాలను బయటికి చూపించను. ఎందుకంటే అభిమానులు నా దయా గుణాన్ని నా బలహీనత అనుకుంటారు. లేకపోతే నేను కెమెరాల కోసమే ఇదంతా చేస్తున్నా అనుకుంటారు. మనం ఎంత నిజాయతీగా ఉంటే.. అంత వ్యతిరేకత మనపై వస్తుంది. దీంతో పాటు నా చుట్టూ ఉండే నెగిటివిటీతో ప్రభావితం కాకుండా ఉండటానికి కూడా చాలా కష్టపడుతున్నానని

# ఈడీ ఆఫీసుకు రానా..



బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసుకు సంబంధించి ప్రముఖ హీరో దగ్గుబాటి రానా ఈ రోజు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. ఉదయం ఆయన ఈడీ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రస్తుతం అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు. యాప్ ల ప్రమోషన్లకు సంబంధించి అందుకున్న పారితోషికం, కమీషన్ల వివరాలపై ఆరా తీస్తున్నారు. కాగా, ఈ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఈడీ మొదటిసారి నోటీసులు పంపగా.. ముందస్తుగా నిర్ణయించిన పనుల వల్ల హాజరుకాలేనని, తనకు కొంత సమయం ఇవ్వాలని రానా అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో విచారణ తేదీని ఈ రోజుకు మార్చుతూ ఈడీ అధికారులు రెండోసారి సమన్లు జారీ చేశారు. తాజాగా రానా ఈడీ ఆఫీసుకు వెళ్లి అధికారుల ముందు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్ లకు ప్రచారం చేశారనే కేసులో సెలబ్రిటీలకు నోటీసులు పంపిన ఈడీ.. ఇప్పటికే ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ లను విచారించింది. ఈ నెల 13న నటి మంచు లక్ష్మి విచారణకు హాజరవుతారని సమాచారం.




# వందకోట్ల క్లబ్‌లో కింగ్‌డమ్

కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విషయాన్ని చిత్రబృందం ప్రకటించింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమాకు నాగవంశీ నిర్మాతగ వ్యవహారించగా.. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటించింది. అయితే జూలై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. తాజాగా ఈ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు- మేకర్స్ ప్రకటించారు. దీంతో గీతా గొవిందం(రూ.130 కోట్లు-) తర్వాత రెండోసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన హీరోగా విజయ్ రికార్డును అందుకున్నాడు.

# సత్యదేవ్ కథానాకుడిగా ఆర్‌బి వర్కింగ్ టైటిల్

కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వెంకటేశ్ మహా. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తీసిన ఈ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే ఈ సినిమాల అనంతరం వెంకటేశ్ చాలా రోజుల గ్యాప్ తర్వాత తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఆర్‌బీ అనే వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతుండగా.. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్ బాబు, అనురాగ్ రెడ్డి నిర్మించబోతున్నట్లు- సమాచారం. ఈ సినిమా -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని మంగళవారం గంటలకు విడుదల చేయబోతున్నట్లు- చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.




# మాస్ జాతర టీజర్ విడుదల




కథానాయకుడు రవితేజ నుంచి రానున్న 75వ చిత్రం 'మాస్ జాతర'భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయిక. ఆగస్టు 27న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో రవితేజ పోలీస్ పాత్రలో 'నాకంటూ ఓ చరిత్ర ఉంది..' అంటూ మాస్ డైలాగులతో అలరిస్తూ కనిపించారు. ఈ మాస్ మహారాజ్ పంచ్‌లు వేస్తోన్న టీజర్‌ను చూసిన వారు బాగుందని అంటున్నారు.

# బ్రహ్మానందంతో రామ్ చరణ్ దంపతులు



లెజెండ్ కమెడియన్ బ్రహ్మానందంకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సడన్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఆదివారం రామ్ చరణ్ తన సతీమణి ఉపాసనతో కలిసి బ్రహ్మానందం ఇంటిని సందర్శించి వారి కుటంబ సభ్యులతో కాసేపు కాలక్షేపం చేశారు. అయితే బ్రహ్మానందం చిన్న కుమారుడు సిద్ధార్ధ్‌కు ఇటీవలే బిడ్డ జన్మించడంతో హాస్య బ్రహ్మ మరోమారు తాత అయ్యారు. ఈ నేపథ్యంలోనే రామ్ చరణ్ దంపతులు ఆదివారం మధ్యాహ్నం బ్రహ్మానందం ఇంటికి లంచ్‌కి వెళ్లి వారి ప్యామిలీతో సరదాగా గడిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతున్నాయి. బ్రహ్మానందం కుటంబానికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన నిర్మాతలు..



సినిమా ఇండస్ట్రీలో సమస్యలను పరిష్కరించడానికి నిర్మాతలు అందరూ కలిసి నేడు సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ తో భేటీ అయ్యారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ఈ భేటీలో చిత్ర నిర్మాతలు పాల్గొన్నారు. సినీ పరిశ్రమలో నిర్మాతలు ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి వెల్లడించినట్లు సమాచారం. గత కొద్ది రోజులుగా తెలుగు సినీ పరిశ్రమలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలోనే ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ముఖ్యంగా ఈ భేటీలో.. నిర్మాతలు బివిఎస్‌ఎన్ ప్రసాద్, డీవీవీ దానయ్య, కేఎల్ నారాయణ, ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్, నాగవంశీ, ఎర్నేని రవిశంకర్, విశ్వప్రసాద్, బన్నీవాసు, యూవీ క్రియేషన్స్ వంశీ, మైత్రి మూవీస్ చెర్రీ, వివేక్ కూచిభోట్ల సాహు గారపాటి ఈ సమావేశంలో భేటీ అయ్యారు. ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ తన ఎక్స్ ఖాతా ద్వారా ఒక పోస్ట్ షేర్ చేస్తూ భేటీలో జరిగిన విషయాన్ని పంచుకున్నారు. సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేష్ ట్విట్టర్ ఖాతా ద్వారా..” రాష్ట్ర సచివాలయంలో సినీ నిర్మాతలతో సమావేశం జరిగింది. సినీరంగ సమస్యలు, సినీ కార్మికుల ఆందోళనలపై నిర్మాతల నుండి వినతి పత్రం స్వీకరించాను. ఇరుపక్షాల అభిప్రాయాలను శ్రద్ధగా విని, ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి నివేదించి చర్చిస్తాను. అలాగే ప్రభుత్వం జోక్యం అవసరమైతే రాష్ట్రస్థాయిలో తగిన నిర్ణయం కూడా తీసుకుంటాము అని నిర్మాతలతో తెలిపాము. ఆంధ్రప్రదేశ్లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది. స్టూడియోలు, రీ రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్ లు నిర్మించడానికి ముందుకు వచ్చే వారికి కూడా ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము” అంటూ కందుల దుర్గేష్ నిర్మాతలతో తెలిపినట్టు ఈ విషయాన్ని పంచుకున్నారు. ప్రస్తుతం ఈ భేటీకి సంబంధించిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. కార్మికుల సమ్మెపై ఆర్జీవీ ఇకపోతే ఇండస్ట్రీకి చెందిన బడా నిర్మాతలు అందరూ కూడా ఈ భేటీలో కనిపించారు. కానీ సినీ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ నిర్మాత ఎస్వీ క్రియేషన్స్ అధినేత దిల్ రాజు ఈ భేటీకి హాజరు కాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇక ఆయనతోపాటు సురేష్ ప్రొడక్షన్స్ అధినేత నిర్మాత సురేష్ బాబు కూడా ఈ భేటీకి హాజరు కాలేదు. మరి ఈ నిర్మాతలు ఈ భేటీకి హాజరు కాకపోవడానికి అసలు కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా సినీ ఇండస్ట్రీలో సినీ కార్మికులకు, సినీ నిర్మాతలకు మధ్య వాతావరణం వేడెక్కిన విషయం తెలిసిందే. ముఖ్యంగా సినీ కార్మికులు 30% వేతనం పెంచాలి అని డిమాండ్ చేస్తుండగా.. అటు నిర్మాతలు సినీ పరిశ్రమ ప్రస్తుతమున్న పరిస్థితిల్లో వేతనాలు పెంచడం కుదరదు అని స్పష్టం చేశారు. దీంతో సినీ కార్మికులు బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.